నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 31 అక్టోబర్ 2024 | పేజీలు 8

# టీటీడీ బోర్డు సభ్యురాలిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎంపికయ్యారు. గురువారం ప్రభుత్వం జాబితాను విడుదల చేసింది. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్‌గా విశేష సేవలు చేసిన ఆమె.. ప్రస్తుతం టీటీడీ బోర్డు మెంబర్‌గా ఎన్నికయ్యారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణిగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు రెండు పర్యాయాలు వెంకటేశ్వర స్వామి వైభోత్సవాలు నిర్వహించారు. అనేక దేవాలయాల పున:ప్రతిష్టాపనతో పాటు వివిధ ప్రాంతాల్లో నూతన ఆలయాల నిర్మాణానికి అనేక దానధర్మాలు చేశారు. అలాగే శ్రీకాళహస్తి, జొన్నవాడ, కాణిపాక వంటి ఆలయాల కుంభాభిషేకంతో పాటు వివిధ సేవలు అందించారు. ఇటీవల శ్రీశైలం మల్లికార్జునస్వామికి స్వర్ణ రథాన్ని సమకూర్చారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ బోర్డు మెంబర్‌గా తనను -మిగతా 2లో




### జిల్లాలో 4 లక్షల మందికి

# ఉచిత గ్యాస్ సిలిండర్లు

- ప్రతి నాలుగు నెలలకో సిలిండర్
- నవంబర్ 1 నుండి మార్చి 2025 లోగా మొదటి సిలిండర్
- కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** దీపం-2 పథకం కింద జిల్లాలో అర్హులైన సుమారు 4 లక్షల మందికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను నవంబర్ 1వ తేదీ నుండి ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వెల్లడించారు. దీపం-2 పథకం కింద దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రకటించడంతో ఆ పథకాన్ని పేదలకు అందించే వివరాలను బుధవారం నెల్లూరు నగరంలోని శంకరన్ హాల్‌లో మీడియా సమావేశంలో వివరించారు. జిల్లాలో 4 లక్షల 6వేల 522 గ్యాస్ కనెక్షన్లు క్రియాశీలకంగా ఉన్నాయని, వారందరికీ ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లాలో దీపావళి నుండి 4 లక్షల 6 వేల 552 మందికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. లబ్ధిదారులు ప్రతి నాలుగు నెలలకు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందవచ్చన్నారు. నవంబర్ 1 నుండి మార్చి 2025 వరకు మొదటి సిలిండర్ పొందవచ్చునని, గ్యాస్ సిలిండర్ పొందిన 48 గంటలలో లబ్ధిదారులకు సబ్సిడీ డీబీటీ ద్వారా ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేస్తుందన్నారు. నవంబర్ 1వ తేదీన ఆయా నియోజకవర్గాలలో -మిగతా 2లో

- జనావాసాల వద్ద విక్రయ కేంద్రాలు
- అగ్నిప్రమాదాలు జరుగుతున్నా.. పట్టించుకోని వైనం
- నిబంధనలకు తూట్లు !
- మామూళ్ల మత్తులో అధికారులు

**నెల్లూరు జిల్లాలోని నిబంధనలకు తూట్లు పొడిచి జనావాసాల మధ్య టపాసుల దుకాణాలను ఏర్పాటు చేశారు. కనీసం లాటరీ పద్ధతిలో అధికారులు దుకాణాలు కేటాయించక ముందే నగరంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా బాణాసంచా దుకాణాలు వెలిశాయి. ప్రజలు నిరంతరం తిరిగే ప్రాంతాల్లో ఈ దుకాణాలు ఏర్పడడంతో కొంత ఆందోళన కలిగిస్తుంది. ఇంత జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణ వినిపిస్తోంది.**



# లెక్కకు మించి..!

### అక్రమంగా బాణసంచా దుకాణాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** దీపావళి పండుగ వస్తే చాలు.. ప్రజలంతా బాణాసంచా కాల్చుకుని సంబరాలు చేసుకుంటారు. అయితే బాణాసంచా విక్రయించే దుకాణాలు అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వాస్తవానికి ప్రభుత్వం పలు సూచనలు ఇచ్చి కేటాయించిన ప్రాంతాల్లోనే దుకాణాలను ఏర్పాటు చేయాలి. అందుకు సంబంధించి నెల్లూరు జిల్లాలో గతంలో కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తుండగా, ఈసారి అనేక ప్రాంతాల్లో సామూహికంగా దుకాణాలకు అనుమతులిచ్చారు. నెల్లూరు నగరంలోని వీఆర్సీ, వైఎంసీఏ, సర్వోదయ, ఎస్వీజీఎస్ మైదానాల్లో దుకాణాల ఏర్పాటుకు ఆర్డీఓ లాటరీలు తీశారు. మొత్తం 123 దుకాణాలను ఏర్పాటు చేసుకు నేందుకు అనుమతులు ఇచ్చారు. నెల్లూరు నగరంలో అనుమతులు లేకుండా జనావాసాల మధ్య ఇష్ట ప్రకారంగా టపాసుల దుకాణాలు వెలిశాయి. నగరంలోని అనేక చోట్ల ప్రజలు నిరంతరం భారీగా తిరిగే ప్రాంతాల్లో ఈ దుకాణాలను ఏర్పాటు చేశారు. స్థానిక నాయకుల సహకారంతో తమ జోలికి ఎవరు వస్తారులే.. అని ఆలోచనతో హడావుడిగా బాణాసంచా అంగళ్లు పెట్టి విక్రయాలు ప్రారంభించేశారు. ప్రభుత్వం సూచించిన దుకాణాల వద్ద ఫైర్ సేఫ్టీకి సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఇటీవలే నెల్లూరు నగరంలోని హౌసింగ్ బోర్డ్‌కాలనీ వద్ద టపాసులు -మిగతా 2లో




### డ్వాక్రా, మెప్మా సభ్యులకు

# అధిక ప్రాధాన్యతనిస్తున్నాం


- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- మెప్మా స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ యాప్‌పై శిక్షణ

2లో



### బీసీల సమస్యలపై సీఎం చంద్రబాబుకు

# 12 విజ్ఞాపనలు



లోపల పేజీలో

ఏపీలో బీసీల సమస్యలపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నేతలతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి 12 విజ్ఞాపన పత్రాలను సమర్పించారు. - నెల్లూరు,

# వీపీఆర్ నివాసం వద్ద కేతంరెడ్డి సంబరాలు

- టీటీడీ బోర్డు సభ్యురాలిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి
- కేతంరెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న టీడీపీ కార్యకర్తలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియామక వార్త వినగానే యువ నాయకుడు కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఆనందోత్సాహాలతో కేతంరెడ్డి అనుచరులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. టీటీడీ బోర్డు సభ్యురాలిగా ఎంపికైన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి శాలువాతో సత్కరించిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి మాట్లాడుతూ.. వేమిరెడ్డి దంపతుల ధార్మిక చింతనకు మెచ్చిన ఆ దేవదేవుడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా టీటీడీ సభ్యత్వం ఇప్పించారన్నారు. పరోపకారమే లక్ష్యంగా నిస్వార్ధ రాజకీయాలు చేసే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టీటీడీ పాలక మండలి సభ్యురాలిగా ఆ పదవికే వన్నె తేగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. వీపీఆర్ దంపతులు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు గుర్తించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి టీటీడీ బోర్డులో సభ్యత్వం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేతంరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కేతంరెడ్డి అనుచరులతో పాటు జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. బుధవారం నెల్లూరులోని రైతు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలలో అన్నదాతలకు ఆదుకుంటామని చెప్పి 20 వేల రూపాయలు వారి అకౌంట్లో వేస్తామన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఇంతకాలమైన ఆ ఊసే లేదన్నారు. రైతులు అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ ఆత్మహత్యలకు కారణం పాలకులే అని ఈశ్వరయ్య ఉన్నారు.ప్రభుత్వాలు మారిన రైతుల జీవితాలలో మాత్రం ఎటువంటి మార్పు రాలేదు. అందుకే ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఈ నవంబర్ 4వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల ఎదుట రైతాంగ సమస్యలపై వినతి పత్రాలు అందజేయాలని, నవంబర్ 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టాలని, నవంబర్ 20వ తేదీన రాష్ట్రంలోఅన్ని జిల్లాలల కలెక్టర్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి రైతాంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తేవాలనిపిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నదాత పథకం కింద ఇస్తానన్న 20 వేల రూపాయలు జమ చేయకుండా 2019 ముందు నీరు చెట్టు పథకం కింద తమ పార్టీకి చెందిన కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన బిల్లులపై దృష్టి పెట్టి వారికి చెల్లించిందే కానీ రైతాంగ అవసరాలు కనీసం వారికి విత్తనాలకు మరియు ఎరువులకు అవసరమైన నగదును అందజేయడంలో పూర్తిగా విఫలమైందని, వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం 2వేల కోట్లు మంజూరు చేసిన నెల్లూరు, ప్రకాశం కడప జిల్లాల్లో లక్షలాది ఎకరాలు సాగు చేసుకునేందుకు వీలవుతుందని, రానున్న బడ్జెట్ ప్రతిపాదనలో ఈ రూ.2 వేల కోట్లు వెలుగొండ ప్రాజెక్టుకు, రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులకు అధిక సంఖ్యలో నిధులు మంజూరు ప్రతిపాదులు పెట్టి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైన నిధులను రానున్న బడ్జెట్లో ప్రతిపాదనలు పెట్టాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్వాస్, ఏవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్నా పాల్గొన్నారు.

# లెక్కకు మించి..!

(మొదటి పేజీ తరువాయి)

గూడెం పేలిపోయింది. ఓ వ్యక్తి మృతి చెందారు. రెండు మూడు రోజుల క్రితం హైదరాబాదులో జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన క్రాకర్స్ దుకాణం ఎంతలా తగలబడిందో అందరం చూశాం. ఈ క్రమంలో తాత్కాలికంగా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద ఏదన్నా ప్రమాదం జరిగితే చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా మినీ బైపాస్ రోడ్డులో ఇష్టానుసారంగా దుకాణాలను ఏర్పాటు చేశారు యజమానులు. ఫైర్





సిబ్బంది, రెవెన్యూ అధికారులు అడిగితే, తమ నాయకులు చూసుకుంటారని ఆన్సర్ యజమానుల వద్ద నుంచి వస్తుంది. మరోవైపు దుకాణాలను లాటరీ సిస్టంలో పాడుకున్న యజమానులు లబోదిబోమంటున్నారు. దీపావళి సమయాన ప్రభుత్వం సూచించిన చోట ఏర్పాటు చేసే దుకాణాల వద్ద సేఫ్టీ మెజర్స్ పాటిస్తూ తామంతా ముందుకు వెళ్తామని, ఇలా ఎక్కడపడితే అక్కడ దుకాణాలు ఏర్పాటు చేస్తే తమ వ్యాపారాలు ఎలా చేసుకోవాలని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు బాణాసంచా రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. విచ్చలవిడిగా దుకాణాలు వెలవడంతో తాము నిర్ణయించిన రేట్లకే విక్రయాలు సాగించేందుకు వ్యాపారస్తులు సిద్ధమయ్యారు. గత ఏడాదితో పోలిస్తే ఏడాది టపాసులు మీద 20 నుంచి 40శాతం వరకు ధరలు పెరిగిపోయాయి. ఏ టపాకాయ పట్టుకున్నా.. 'ధాం' అని పేలిపోతుంది. ధరల నియంత్రణపై కూడా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రస్తుతం అనుమతులు లేకుండా వెలసిన దుకాణాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. దురదృష్టవశాత్తు ఎక్కడన్నా చిన్న ప్రమాదం జరిగినా.. భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

## డ్వాక్రా, మెప్మా సభ్యులకు

# అధిక ప్రాధాన్యతనిస్తున్నాం

**మంత్రి డా. పొంగూరు నారాయణ**

మెప్మా స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ యాప్‌పై శిక్షణ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మెప్మా స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ యాప్‌పై బుధవారం విజయవాడలో స్వయం సహాయక సంఘాలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డ్వాక్రా, మెప్మా సభ్యులకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వారి ఆర్థిక పరిస్థితి బాగుంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బాగుపడుతుందన్నారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేయూతనందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా చేరువ కావాలంటే, డేటా ప్రొఫైలింగ్ ఎంతో అవసరమన్నారు. సభ్యుల డేటా ఆధారంగా ఎవరెవరికి ఎలాంటి పథకాలు, చేయూత అందించాలనే దానిపై స్పష్టత వస్తుందన్నారు. గత ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. పేదల కోసం తలపెట్టిన టిడ్కో ఇళ్లను కూడా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రొఫైల్ యాప్ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యుల డేటా ప్యూరిఫికేషన్ జరుగుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ నెలాఖరునాటికి డేటా బేస్ మొత్తం సిద్ధం చేయాలని పేర్కొన్నారు. జనవరి నుంచి సభ్యుల డేటా ప్రకారం ప్రభుత్వం ముందుకెళ్తోందని పేర్కొన్నారు.

## జిల్లాలో 4 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు

(మొదటి పేజీ తరువాయి)



జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు. లబ్దిదారులకు మొదటిసారి నవంబర్ 1 నుండి మార్చి2025 లోగా, రెండవసారి ఏప్రిల్ నుండి జూలైలోగా, మూడవ సారి ఆగస్టు నుండి నవంబర్‌లోగా గ్యాస్ సిలిండర్లు పొందవచ్చునన్నారు. దీపం కింద 2 లక్షల 33 వేల 398 ఉజ్వల పథకం క్రింద 24 వేల 318 మందికి సీఎస్ఆర్‌లో ఒక లక్ష 208 కనెక్షన్లు మిగిలిన వారు తెల్లకార్డు కలిగిన వారున్నారని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల కొరకు ఏవిధ మైన దరఖాస్తులు చేయనవసరం లేదన్నారు. సాధారణ గ్యాస్ బుకింగ్ లాగా చేసుకోవాలన్నారు. క్రియాశీలకంగా ఉన్న ఎల్‌పీజీ కనెక్షన్లు, ఆధార్ నెంబరు అనుసంధానం, తెల్లరేషన్ కార్డు, ఇతర శాఖల డేటాబేస్‌తో సరిపోలిన ఎల్‌పీజీ కనెక్షన్ వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికి ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీఎస్ఓ వెంకట రమణ పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు సభ్యురాలిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి కేటాయించడం సంతోషంగా ఉందని, తప్పకుండా ఆ నమ్మకం నిలబెట్టుకొని శ్రీవారి భక్తులకు ఉత్తమ సేవలు అందిస్తామన్నారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరునికి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆధ్యాత్మికతను పెంపొందించేలా, టీటీడీ విశిష్టతను కాపాడేలా పని చేస్తామని పేర్కొన్నారు. కోవూరు ప్రజల ఆశీస్సులతో తాను ఈ స్థాయిలో ఉన్నానని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థినీలకు వైద్యపరీక్షలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఏపీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు బుధ వారం అర్బన్ పిహెచ్‌సి వైద్యాధి కారిణి డాక్టర్ షేక్ అస్మా వైద్యపరిక్షలు నిర్వహించారు. జలుబు, దగ్గు, కడుపునొప్పి తదితర వ్యాధులకు ఆమె పరిక్షలనంతరం మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ అస్మా డెంగ్యు, చికెన్ గున్యా, మలేరియా తదితర వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యం పట్ల అందరూ జాగ్రత్తలు పాటిం చాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, చేతులను శుభ్రం చేసుకుంటుండాలని ఆమె సూచించారు. అనంతరం వంటగదిని ఆమె పరిశీలించారు. గదిని శుభ్రంగా ఉంచుకోవాలని, కుళ్ళిన, చెడిపోయిన కూరగాయలు వినియోగించరాదని ఆమె నిర్వాహకులకు సూచించారు. మున్సిపల్‌నీటినికానీ, మినరల్ వాటర్‌ను కానీ త్రాగాలని ఆమె సూచించారు. విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైతే వెంటనే 108కు ఫోన్‌చేసి హాస్పిటల్‌కు తరలించాలని కూడా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ ఎస్.సుధాకర్, స్కూల్ ప్రిన్సిపాల్ టి.కామేశ్వరి, ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 3న బలిజ ప్రతిభావిద్యార్థులకు ప్రోత్సాహక పారితోషికాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ప్రతిభచూపిన బలిజ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు పారితోషికాలను అందజేయనున్నామని, నవంబర్ 3వతేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు, బలిజకుల ఆణిముత్యం, విద్యార్థులకు స్ఫూర్తిప్రదాత డాక్టర్ పొంగూరు నారాయణ-రమాదేవి దంపతుల చేతుల మీదుగా పంపిణీ జరుగుతుందని కార్యక్రమ నిర్వాహకులు, రవిచెస్ట్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ పోకలరవి, ఆంధ్ర ప్రదేశ్ కాపు ఉపాధ్యాయుల సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, జిల్లా కాపు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అనిల్‌కుమార్ పేర్కొన్నారు. నవంబర్ 3వతేదీన నెల్లూరులోని ఇరుకళల పరమేశ్వరని అమ్మవారి ఆలయం సమీపంలోని బలిజభవన్ (కాపుభవన్) వద్ద పెద్దఎత్తున ఈకార్యక్రమం నిర్వహించనున్నా మని, 2023-24 విద్యాసంవత్సరంలో టెన్త్, ఇంటర్‌లలో ఉత్తీర్ణులై తల్లికానీ, తండ్రికానీ లేకుంటే 10వేల రూపాయలవంతున అందజేస్తామన్నారు. టెన్త్‌లో 550, ఇంటర్మీడియట్‌లో 950మార్కులు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన బలిజ విద్యార్థులకు 5వేల రూపాయల వంతున అందజేస్తామన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివిని వారికి 2500రూపాయలందజేస్తామని వారు తెలిపారు. ఎంబిబిఎస్, ఐఐటి, ఐఐఐటి, ఎన్ఐటి సీట్లు సాధించిన బలిజ విద్యార్థులను సన్మానిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ చూపిన, తల్లికానీ, తండ్రికానీ విద్యార్థులు ఫోన్‌ద్వారా నమోదు చేసుకోవాలని సుబ్బారావు వెల్లడించారు. పెద్దఎత్తున నిర్వహించబడనున్న ఈ కార్యక్రమానికి జిల్లాలోని బలిజ సంఘీయులందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

# 12వ వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల ప్రకారం, ఆత్మకూరు మున్సిపాలిటీ 12వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ క్రియాశీలా సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సభ్యత్వ కార్యక్రమం పేదలకి బడుగు, బలహీన వర్గాల, కుటుంబాలకు ఎంతో ఆసరాగా ఉందని ప్రజలు ఆశాభవం వ్యక్తం చేస్తూ స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు బూత్ కన్వీనర్ తాటిపర్తి పెంచలయ్య, టౌన్ తెలుగు యువత అధ్యక్షులు దండు ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు పేమల సుబ్బరాయుడు, దండు గురవయ్య, రామ్‌కి, పేమల శేషమ్మ, అజయ్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి అవగాహన అవసరం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కుష్ఠు వ్యాధి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని డిఎల్ ఏటిఓ ఎస్‌కె ఖాదరవల్లి తెలిపారు. బుధవారం జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టిబి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుష్టు వ్యాధిని గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ప్రారంభ దశలోనే గుర్తించినట్లు అయితే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని తెలియజేశారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ.. లెప్రసీ రికార్డ్స్ ప్రతి పీహెచ్సీ, విహెచ్‌ఎస్ నందు ఉండేటట్లు చూడాలని కోరారు. డాక్టర్ సునీత మాట్లాడుతూ.. లెప్రసీ వ్యాధి స్పర్శ లేని, రాగి రంగు మచ్చలతో వస్తుంది అని తొలి దశలో నయం చేయించుకునిన అంగవైకల్యం, అల్సర్లు, చేతి వేళ్ళు, కాళ్లు వేళ్ళు వంకలు రాకుండా ఉంటాయని జీవన విధానం బాగుగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీపీఎంఓ, డిఎల్‌టీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్తాపురంలో ప్రకృతిసేద్యం పట్ల అవగాహన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం టి.ముస్తాపురంలో బుధవారం ప్రకృతిసేద్యం గురించి సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. మేనిటర్ సుబ్బమ్మ ఆధ్వర్యంలో స్వంత పొలంలో ఎంలైన్‌క్లాస్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించిన రైతులకు ప్రకృతిసేద్యం పట్ల అవగాహన కల్పించారు. క్షేత్రసందర్శన చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎం కార్యాలయ ఆర్‌టిసి టి.రవిచంద్రప్రసాద్, మేనిటర్స్ జి.సుబ్బమ్మ, బి.విజయకుమారి, వి.కృష్ణవేణి, ఎంఐలు కె.వేణుగోపాల్, డి.మల్లికార్జున, ఎఫ్ఎస్‌లు సి.హెచ్.కల్పన, జి.శ్రావణి, ఎం.నాగభూషణమ్మలు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాలు, గోడౌన్లను పరిశీలించిన ఆర్డీఓ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని టపాకాయల దుకాణాలు, గోడౌన్లను బుధవారం స్థానిక ఆర్డీవో బి.పావని పరిశీలించారు. గురువారం దీపావళి పండుగ కావడంతో ప్రతిఏటాలాగే టపాసుల దుకాణాలను పట్టణానికి దూరంగా మార్కెట్ కమిటీయార్డుకు ఎదురుగా దుకాణాలను ఏర్పాటు చేశారు. ఈ దుకాణాలను ఆర్డీవో పరిశీలించారు. వారికి పలు సూచనలు చేశారు. నియమావళి మేరకు నిర్వహించాలని, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండేలా అన్నీ జాగ్రత్తలు పాటించాలని ఆమె దుకాణాదారులకు సూచించారు. జనాలు రద్దీగా లేకుండేలా చూడాలని, టపాసులకు వత్తిడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో పావని సూచించారు. దుకాణాదారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు.

## డిఎస్పీని కలిసిన పల్లాల శ్రీనివాసులు మాదిగ




**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** నూతనంగా బాధ్యతలు చేపట్టీన నెల్లూరు రూరల్ డీఎస్పీ జి.శ్రీనివాసరావుని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు మాదిగ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత, సర్వేపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కాకులూరి సీనయ్య, పొదలకూరు మండల అధ్యక్షుడు తాళ్లపాక ఏడుకొండలు, వెంకటాచలం మండల అధ్యక్షుడు పట్టపు హరి, వీరంపల్లి వేణు అందరూ కలిసి డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. మనుబోలు మండలం వీరంపల్లి పంచాయతీ, కొండుపాలెం అరుంధతి వాడలో ఎస్సీ మాదిగల మీద జరిగిన గొడవ గురించి డీఎస్పీకి తెలిపారు. దాడి చేసిన వారి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా డీఎస్పీని కోరారు. ఈ విషయమే డీఎస్పీ సానుకూలంగా స్పందించి విచారించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని పల్లాల శ్రీనివాసులు మాదిగ పేర్కొన్నారు.

# శ్రీ విజేత స్కూల్‌లో ఘనంగా దీపావళి వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి.కామాక్షి మాట్లాడుతూ.. భారతదేశం ముఖ్యంగా ఆచారాలు, సంస్కృతులు, పద్ధతులు కలగలిసిన దేశమని, హిందువులు జరుపుకునే పండుగలలో దీపావళి ఎంతో ప్రత్యేకమైన పండుగగా చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళిని జరుపుకుంటారని ఆమె తెలిపారు. దీపావళి అంటే ఉత్సవాలు, దీపావళి అలంకరణ, టపాకాయల కొనుగోళ్లు, పూజలు, ప్రార్థనలు భారతీయ సంస్కృతి ఉట్టి పడే విధంగా అందరూ కలసి దీపాలతో తమ ఇళ్లకు అలంకరించి ఒక కొత్త కాంతిని వెదజల్లుతారని ఉపాధ్యాయులు ముందస్తు దీపావళి సందర్భంగా విద్యార్థులకు హితబోధ చేసారు. శ్రీ లక్ష్మీదేవి వైభవ అలంకరణతో శ్రీ లక్ష్మీ అమ్మవారికి అంగరంగ వైభవంగా శ్రీ విజేత స్కూల్ నందు యాజమాన్యం, ఉపాధ్యాయులు, పిల్లలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దీపావళి సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి పిల్లలతో టపాసులు పేలుస్తూ, చిచ్చుబుడ్లును వెలిగించి కాకరొత్తులతో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.

## తాళ్లపూడిలో పొలం పిలుస్తుంది




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తాళ్లపూడి రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం వ్యవసాయ శాఖ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ పీడీ శివన్నారాయణ, ఇందుకూరుపేట ఏడీఏ రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శివన్నారాయణ మాట్లాడుతూ.. రబీ సీజన్‌కు అనుకూలమైనటువంటి వరి రకాల గురించి వాటి యొక్క కాల పరిమితుల గురించి నారుమడి యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. రాజకుమార్ భూసార పరీక్ష ఫలితాల కార్డులను పంపిణీ చేసి ఫలితాలను విశ్లేషించడం జరిగింది. వీటి ప్రకారంగా ఎరువులను వాడుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. తర్వాత వరి నారుమళ్ళను పరిశీలించడం జరిగింది. నారుమడిలో సరైనటువంటి యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా వరి నాటిన 25 నుంచి 30 రోజులు వరకు కూడా తెగుళ్లు పురుగుల బారిన పడకుండా పైరును కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివి శ్రీను, ఏఈఓ దేవరాజ్ పాల్గొన్నారు.

# కాకుటూరు, చెముడుగుంటలో పొలం పిలుస్తోంది




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు, చెముడుగుంట గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరి పంట సాగులో మెలకువలు, ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులు తెలిపారు. అలానే అధికంగా నత్రజని ఎరువుల వాడకం వలన చీడ పీడల బెడద ఎక్కువగా వుంటుంది కావున నత్రజని ఎరువుల వినియోగం తగ్గించమని కోరారు. వచ్చే రబీ కాలానికి అనువైన వరి వంగడాలు సన్న రకాలు బీపీటీ-5204, ఆర్‌ఎన్‌ఆర్-15048, కేఎన్ఎం 1638, కేఎన్ఎం-733లను సాగు చేయవచ్చు అని తెలపడమైనది. అలానే వరి పంటను ఆశించు పురుగులు, తెగుళ్ళు, వాటి నివారణ పద్ధతులను తెలియజేశారు. అలానే రాయితీ పైన వరి విత్తనాలను రైతులకు ఇవ్వడమైనది. ఈ కార్యమంలో జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి పాల్గొన్నారు. విత్తన శుద్ధి చేసుకొనడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసులు, వ్యవసాయ సహాయ సంచాలకులు, నెల్లూరు వారు, ఏ.నరసోజీ రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, కె.శివ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు, పొదలకూరు, వెంకటాచలం మండల వ్యవసాయ అధికారి డి.హరి కరుణాకర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్. రిజ్వానా, ఎన్.జాహ్నవి, గ్రామ పశు పోషక సహాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాల్లో అనుమతులు తప్పనిసరి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** మండలంలో లైసెన్సు కల్గిన వారు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి బాణసంచా విక్రయాలు చేయాలి బిట్రగుంట ఎస్ఐ బొజ్యా నాయక్ తెలిపారు. మండలంలో ఎవరైనా బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అక్రమంగా బాణసంచా తయారీ, సరఫరా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ క్రమంలో విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జనసంచార స్థలాల్లో లేదా అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పెట్టుకుంటే ఎస్ఐ తెలిపారు.

## కుష్ఠు వ్యాధి అవగాహన అవసరం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కుష్ఠు వ్యాధి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని డివిల్ ఏటిఓ ఎస్కె ఖాదరవల్లి తెలిపారు. బుధవారం జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టిబి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుష్ఠు వ్యాధిని గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ప్రారంభ దశలోనే గుర్తించినట్లు అయితే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని తెలియజేశారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ.. లెప్రసీ రికార్డ్స్ ప్రతి పీహెచ్సీ, విహెచ్ఎస్ నందు ఉండేటట్లు చూడాలని కోరారు. డాక్టర్ సునీత మాట్లాడుతూ.. లెప్రసీ వ్యాధి స్పర్శ లేని, రాగి రంగు మచ్చలతో వస్తుంది అని తొలి దశలో నయం చేయించుకునిన అంగవైకల్యం, అల్సర్లు, చేతి వేళ్ళు, కాళ్ల వేళ్ళు వంకలు రాకుండా ఉంటాయని జీవన విధానం బాగుగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీపీఎంఓ, డివిల్‌టీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

▶ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** చీకటిపై వెలుగు సాధించిన విజయంగా జరుపుకునే దీపావళి పర్వదినం రోజున లక్ష్మీదేవి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, మీ ఇంట సిరిసంపదలు వెల్లివిరియాలని, ఈ దీపావళి పండుగ మీ మార్గాన్ని ప్రకాశవంతం చేయాలని, మిమ్మల్ని విజయం వైపు నడిపించాలని కోరుకుంటూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి : విద్యుత్ శాఖ ఎస్ఈ వి.విజయన్



**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు, రైతులకు, విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు.

## కావలి 2వ పట్టణ సీఐగా గిరిబాబు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ప్రస్తుతం సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేయుచున్న కె.శ్రీనివాసరావు బదిలీ జరిగింది. వారి స్థానంలో నూతనంగా రెండో పట్టణ సీఐగా గిరిబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. గతంలో కావలి రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేసే ఎన్నో సంచలనాత్మకమైన చోరీ కేసులను దోపిడీలను ఛేదించి ఉన్నత అధికారుల వద్ద కీర్తి ప్రతిష్టలు తీసుకున్నట్లు కూడా అందరికీ తెలిసిందే.

## టీడీపీ సభ్యత్వం తీసుకున్న న్యాయవాది అభిసాగర్




**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పిలుపుని అందుకున్న కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రస్తుతం జరుగుతున్న సభ్యత నమోదు కార్యక్రమం రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండాలని దృఢ సంకల్పంతో కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని, న్యాయవాది అభి సాగర్ సభ్యత్వాన్ని అందుకున్నారు.

## టపాసుల దుకాణాలకు అనుమతులు తప్పనిసరి : ఎస్ఐ



**రాపూరు, మేజర్‌న్యూస్ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని టపాసుల దుకాణదారులు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ వెంకట రాజేష్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాట్లాడుతూ.. అనుమతలు లేకుండా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. టపాసుల దుకాణాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దుకాణదారులు తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. మండల ప్రజలందరూ దీపావళి పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని శుభా కాంక్షలు తెలియజేశారు.

# బీసీల సమస్యలపై ముఖ్యమంత్రికి 12 విజ్ఞాపనలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో చట్టబద్ధంగా జనగణనలో సమగ్ర కుల గణన జరపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.18 ద్వారా విధివిధానాలపై సన్నాహాలు చేస్తుంది ఆంధ్రప్రదేశ్లో కూడా కుల జన గణన త్వరగా జరపాలని, ఎన్నికల హామీ మేరకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం బీసీల రిజర్వేషన్లు పునరుద్ధరించాలని, ఎస్సీ, ఎస్టీల వలెనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం చేసి,వెంటనే అమలు పరచాలని, ఇలా బీసీల పలు సమస్యలపై ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు గారు, జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నేతలతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి, 12 విజ్ఞాపన పత్రాలను సమర్పించారు. ఇంకా వారు ఔత్సాహిక బీసీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా, వారికి శిక్షణ నిప్పించుట తోపాటు, ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా విధాన నిర్ణయం చేయాలని, ఎస్సీ, ఎస్టీలకు వలెనే, బీసీ బ్యాక్లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని వెంటనే భర్తీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మార్కెట్ యార్డులు, దేవాలయాలు, విశ్వవిద్యాలయాలు, పలు కార్పొరేషన్లలో బీసీలకు 50శాతం నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని వారు కోరారు. ఇంకా ప్రతి జిల్లాలో రెండు ఎకరాల స్థలం కేటాయించి, అందులో 100 కోట్ల బడ్జెట్‌తో, బీసీ భవనాల నిర్మాణం మొత్తం 26 జిల్లాలలో జరపాలని, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా మహాత్మా జ్యోతిబా పూలే-సావిత్రిబాయి పూలేల పేరిట స్మృతి వనం ఏర్పాటు చేయాలని వారు సీఎంను కోరారు. అలాగే బీసీ విద్యార్థుల వసతి గృహాల ఏర్పాటుకు నూతన భవనాల నిర్మాణంతో పాటు, మెరుగైన సదుపాయాలు కల్పించాలని, బీసీ గురుకుల విద్యాలయాలు, స్టడీ సర్కిళ్లను అభివృద్ధి చేయాలని,ఆదర్శ ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే రాజధాని అమరావతిలో సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరేరు అనంతరం జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని చంద్రబాబు నాయుడుకి అందించారు.

# కండలేరు ఎడమ గట్టు కాలువకు నీటి విడుదల



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** కండలేరు జలాశయం నుండి కండలేరు ఎడమ గట్టు కాలువకు బుధవారం ఎడమగట్టు కాలువ ఈఈ అనిల్ కుమార్ రెడ్డి, మండల టిడిపి నాయకులతో కలిసి డ్యాం నుంచి కాలువకు 120 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు మాట్లాడుతూ రైతులు నాట్లు వేసుకునే సమయం కావడంతో రైతుల కోరిక మేరకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆదేశాలతో అధికారులు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే నిమ్మ, మామిడి, సవక, జామాయిల్ తోటలకు, పశువులు,మూగజీవాల దాహార్తిని తీర్చుటకు ఈ సాగు నీరు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతులు త్వరగా నార్లు వేసుకుంటే పంట త్వరగా చేతికి వస్తుందని, ముందుగా పంట చేతికొస్తే మంచి ధర లభిస్తుందన్నారు. రెండో పంటకు కూడా వీలైనంత రైతులు సిద్ధం కావచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, పులిపాటి.వెంకటరత్నం, శ్రీనివాసులురెడ్డి, సుధాకర్, తదితరులు ఉన్నారు.

## ఆమంచర్ల, సౌత్ మోపూరులో పొలం పిలుస్తోంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్, ఆమంచర్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.వి నాగమోహన్ మాట్లాడుతూ.. రబీ సీజనుకు అనుకూలమైన వరి విత్తనాలను గురించి విత్తన ఎంపికలో పాటించవలసిన మెలకువలు గురించి తెలియజేశారు. రైతులు నాణ్యమైన విత్తనాల కోసం అధికృత సంస్థల నుండి మాత్రమే విత్తనాన్ని సేకరించి మొలకశాతం పరీక్షించుకుని 80శాతం కంటే ఎక్కువగా మొలకశాతం ఉన్న విత్తనాలను మాత్రమే ఉపయోగిచాలని, విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్ సేకరించి భద్రపరచుకోవాలని తెలియజేశారు. అనంతరం రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సరఫరా చేసే వరి విత్తనాలను అందజేశారు. తదుపరి నారుమళ్ళను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ కుమార్, రామలక్ష్మి, స్థానిక నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బిల్లు తప్పనిసరిగా తీసుకోండి




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రైతులు డీలర్లు వద్ద విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో వారి వద్ద నుంచి తప్పకుండా బిల్లు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య కోరారు. మండలంలోని చౌక చర్ల, దండిగుంట గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రైతులకు వరి సాగుపై అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వరి వంగడాల విషయంలో దీర్ఘకాలిక స్వల్పకాలిక వరి వంగడాలను గుర్తించి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే నోరుమడులు సిద్ధం చేసుకునే రైతులు భూసార పరీక్షలు విత్తన శుద్ధి వంటి వాటిపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓగు నాగేశ్వరరావు, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## బండగానిపల్లిలో పొలం పిలుస్తుంది



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ బండగానిపల్లి, జి.చెరువుపల్లి నందు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో బండగానిపల్లి, జి.చెరువు పల్లె నందు పసుపు, వరి రైతులను కలిసి సస్యరక్షణ చర్యలు గురించి, యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు. పసుపులో ఆకుమచ్చ తెగులకు సస్యరక్షణ చర్యలు చేపట్టవలసిందిగా రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే పసుపును నాటే ముందు దుంప కుళ్ళు రాకుండా ఉండడానికి ట్రైకోడెర్మా వీడేను ఎరువుతో కలిపి ఇవ్వవలసిందిగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య గణనపై శిక్షణా శిబిరం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం ఎంపీడీవో కె.శ్రీనివాసులు రెడ్డి నైపుణ్య గణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15-59 సంవత్సరాల మధ్య వున్న వారి డేటా సేకరించాలన్నారు. నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి సరైన ఉపాది కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిం దన్నారు ఇందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్ రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతిలో అభ్యంతరాలను తెలపండి : డిఈఓ డాక్టర్ బాలాజీ రావు

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** మున్సిపల్ మేనేజ్మెంట్ నందు పనిచేయుచున్న ఉపాధ్యాయుల పదోన్నతికై సీనియారిటీ లిస్టును జిల్లా విద్యాశాఖ అధికారి వెబ్సైట్ నందు డిస్ప్లే చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత యాజమాన్యం నందు పనిచేయనున్న అందరూ ఉపాధ్యాయుల సదరు సీనియారిటీ లిస్టును పరిశీలించి అభ్యంతరాలను రాతపూర్వకంగా సంబంధిత ధ్రువీకరణ పత్రముల తోటి నవంబర్ 1వ తేదీ సాయంత్రం ఐదు గంటలు లోపు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు సమర్పించవలసిందిగా ఆయన కోరారు.

## అపస్మా ఆధ్వర్యంలో డీఈఓకు సన్మానం

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బాలాజీ రావును ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో, పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యులు ఎదుర్కొంటున్నారు. పలు సమస్యలను జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లి తమకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కర్తం ప్రతాపరెడ్డి, కిషోర్, సుబ్బయ్య, సుధాకర్, పివి రెడ్డి, అలీ, రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు మెంబర్‌గా పనబాక



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి టీటీడీ బోర్డు మెంబర్‌గా నియమితులయ్యారు. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ పాలకమండలి సభ్యురాలుగా నియమితులు చేశారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. బుధవారం నెల్లూరులోని రైతు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలలో అన్నదాతలకు ఆదుకుంటామని చెప్పి 20వేల రూపాయలు వారి అకౌంట్లో వేస్తామన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఇంతకాలమైన ఆ వుసే లేదని ఆయన అన్నారు. రైతులు అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ ఆత్మహత్యలకు కారణం పాలకులే అని ఈశ్వరయ్య ఉన్నారు. ప్రభుత్వాలు మారిన రైతుల జీవితాలలో మాత్రం ఎటువంటి మార్పు రాలేదు. అందుకే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఈ నవంబర్ 4వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల ఎదుట రైతాంగ సమస్యలపై వినతి పత్రాలు అందజేయాలని, నవంబర్ 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలలో నిరసన కార్యక్రమం చేపట్టలని, నవంబర్ 20వ తేదీన రాష్ట్రంలో అన్ని జిల్లాలల కలెక్టర్ కార్యాలయాలయంల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి రైతాంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తేవాలనిపిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నదాత పథకం కింద ఇస్తానన్న 20వేల రూపాయలు జమ చేయకుండా 2019 ముందు నీరు చెట్టు పథకం కింద తమ పార్టీకి చెందిన కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన బిల్లులపై దృష్టి పెట్టి వారికి చెల్లించిందే కానీ రైతాంగ అవసరాలు కనీసం వారికి విత్తనాలకు మరియు ఎరువులకు అవసరమైన నగదును అందజేయడంలో పూర్తిగా విఫలమైందని, వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం 2000 కోట్లు మంజూరు చేసిన నెల్లూరు ప్రకాశం కడప జిల్లాలో లక్షలాది ఎకరాలు సాగు చేసుకునేందుకు వీలవుతుందని కనుక రానున్న బడ్జెట్ ప్రతిపాదనలో ఈ రెండు వేల కోట్ల రూపాయలు వెలుగొండ ప్రాజెక్టుకు అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులకు అధిక సంఖ్యలో నిధులు మంజూరు ప్రతిపదలు పెట్టి పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఈశ్వరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైన నిధులను రానున్న బడ్జెట్లో ప్రతిపాదనలు పెట్టాలని ఈశ్వరయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్వాస్, ఏవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్‌ను అభినందించిన ఆర్టీసీ డీఎం



**కావలి, మేజన్‌న్యూస్ :** ప్రధాన మంత్రి స్వనిధి లోన్స్ ఇప్పించడంలో బెస్ట్ పెరఫార్మెన్స్ అవార్డును రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ ద్వారా పొందిన కావలి మునిసిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్‌ను ఏపీఎస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు అభినందించారు. బుధవారం కావలి పురపాలక సంఘ కార్యాలయంలో కమీషనర్‌కు పూలబోకె అందించి, అభినందనలు తెలిపిన డియం రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ.. శ్రావణ్ కుమార్‌కు వచ్చిన అవార్డు పట్టణంలోని మిగతా అన్నీ శాఖల అధికారులకు స్ఫూర్తిని, ప్రేరణను కలిగిస్తుందనడంలో సందేహం లేదన్నారు. నిబద్ధతతో పనిచేసే అధికారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అయన ధన్యవాదాలు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన అధికారులకు సన్మానం




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** బదిలీపై వెళ్లిన వివిధ శాఖ అధికారులకు బుధవారం స్థానిక నాయకులు సన్మానం చేశారు. మండలంలోని దండిగుంట పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు వీఆర్వో సుబ్బయ్యకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. అలాగే నూతనంగా కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన సుమంతుని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బెల్లంకొండ శ్రీధర్, కాగుల్లు మస్తానయ్య, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహిత దీపావళిని జరుపుకోండి

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగను ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు పూర్తిగా ఆస్వాదించేందుకు పర్యావరణహితంగా జరుపుకోవాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కోరారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో చీకట్లు తొలగించి వెలుగులు నింపాలని, అందరికి లక్ష్మి కటాక్షం కలగాలని ఆకాంక్షించారు. నరకాసురుడి పీడను శక్తి స్వరూపిణి సత్యభామ వధించి లోకానికి ఆనంద వెలుగులు నింపిన స్త్రీ శక్తికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. సంప్రదాయబద్ధంగా దీపాలను వెలిగించి, పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, ప్రమాద రహిత, ఆరోగ్యవంతమైన దీపావళని జరుపుకోవాలని విక్రమ్ రెడ్డి కోరారు.

## బాల్య వివాహ రహిత జిల్లాగా చేయుటకు అధికారులు పనిచేయాలి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ కార్యాలయం నందు బాల్యవివాహల నిరోధించడానికి జిల్లాను బాల్య వివాహరహిత జిల్లాగ చేయుటకు జిల్లాలోని విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు కలసి బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం కోసం అన్ని శాఖల వారు కలిసి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి సమావేశమై ప్రణాళికను ఏర్పాటు చేసుకోవడానికి సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి బి.హేనసుజన్, వైద్య అధికారి పెంచలయ్య, ఐసిడిఎస్ ఈఓ సునీత డిఎంహెచ్ఓ ఆఫీస్ నుండి డిపిహెచ్ఎన్ఓ మంజుల, డిఐఓ ఉమామేశ్వరి, డిసి హెచ్, ఐసిడిఎస్ ఈఓ సునీత తదితరులు పాల్గొన్నారు.



## రమణయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ముసునూరుకు చెందిన రావినూతల రమణయ్య బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముసునూరులోనే రమణయ్య నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాళ్ళ కుటుంభ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఉన్నారు.

## నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు

**- నాగేశ్వరరావు కుటుంబానికి పార్టీ అండగా వుంటుంది**

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కొవూరులో అనారోగ్యానికి గురై మృతి చెందిన సీనియర్ టీడీపీ సీనియర్ కార్యకర్త నిక్కుదల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరామర్శించారు. అంకిత భావంతో పని చేసే నాగేశ్వరావు అకాల మరణం కోవూరులో పార్టీకి తీరని నష్టమన్నారు. ముఖ్యంంత్రి సహాయ నిధి ద్వారా 8లక్షలు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా మరో ఐదు లక్షలు వెచ్చించి చెన్నై అపోలో హాస్పిటల్‌లో మెరుగైన చికిత్స అందించినా నాగేశ్వరావును కాపాడుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు నియంత్రణపై వ్యాస రచన పోటీలను పోలీస్ శాఖ నిర్వహించింది. గురువారం జరిగిన ఈ పోటీలకు విద్యార్థులు హాజరయ్యారు. సైబర్ నేరాలు నియంత్రణలో యువత పాత్ర ఎంత అవసరం అనే విషయాన్ని తెలియజేస్తూ పోలీస్ శాఖ అధికారులు విశ్వనాథరెడ్డి, జేపీ శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఈ కార్యక్రమం గురించి మాట్లాడారు. సైబర్ నేరాల వల్ల ఎంతోమంది కష్టాలు పడుతున్నారని అన్నారు. యువత సహకారం ఉంటే నేరాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందించిన కోర్టు సీఈఓ




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు బుధవారం అధాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ కృష్ణపట్నం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులను అభినందించారు. కృష్ణపట్నం పోర్టు అదోని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతలో భాగంగా విద్యార్థులకు వివిధ విభాగాలలో శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తో కలిసి కోర్టులో అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓను కలవడం జరిగింది. సీఈవో జగదీష్ పటేల్ మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా అధానీ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అందువల్ల విద్యార్థులకు మానసిక వికాసం కలుగుతుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల అభ్యుదయానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం క్రీడల్లో వివిధ విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో కూడా పోటీలకు ఎంపికై మంచి పేరు సాధించాలని కోరారు. బాలికల విద్యార్థులు క్రికెట్ వాలీబాల్ అథ్లెటిక్స్ ఆడేందుకు శిక్షణ ద్వారా అదోని ఫౌండేషన్ కృషి చేస్తుందని వారి పట్ల ఉపాధ్యాయులందరూ హర్షం వ్యక్తం చేశారు. కృష్ణపట్నం హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో క్రికెట్ వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో ఆడేందుకు ఎంపికైన వారు త్వరలో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక ప్రక్రియలో పాల్గొంటారని ఉపాధ్యాయులు సీఈఓ జగదీష్‌కు వివరించారు. కృష్ణపట్నం ఉన్నత పాఠశాల పిడి అరుణకుమారి విద్యార్థులకు క్రికెట్ కోచింగ్, ఇతర క్రీడలకు కోచింగ్ను అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్, డాక్టర్ రమేష్ బాబు, వి.ఉమా, అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి : పీటీఎఫ్




**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో పూలే టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిలి సురేష్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ నెలలో పూర్తయ్యే విధంగా మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేసిందని, అదేవిధంగా మండల పరిషత్ జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు చేపట్టాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులందరికీ పదోన్నతులు, బదిలీలు చేపట్టిందని కానీ ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టలేదని, ప్రభుత్వం ఉపాధ్యాయులకు సర్దుబాటు ప్రక్రియ పేరుతో నామ మాత్రంగా సర్దుబాటు చేసిందని, ఉపాధ్యాయ కొరత అధిగమించడానికి ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయ నియామకాలకు ముందు వెంటనే షెడ్యూల్ ప్రకటించి జనవరిలోపు పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# అదానీ వరల్డ్ స్కూల్‌లో దీపావళి సంబరాలు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని వరల్డ్ స్కూల్‌లో దీపావళి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ.. పాఠశాలలో సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటి విలువలను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తామని, తద్వారా విద్యార్థులలో అలవాట్లు మారి వారి వృద్ధికి సమాజాభివృద్ధికి దోహదపాడుతాయని తెలియజేశారు. దీపాలను వెలిగించి సాంస్కృతిక కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా అదాని ఫౌండషన్ చీఫ్ అకాడమిక్ ఆఫీసర్ పాల్గొన్నారు. విద్యార్థులకు దీపావళి విశేషాలు తెలియజేశారు. అలాగే పాఠశాల విద్యార్థులు 4వ తరగతి మితిన్ శ్రీనివాస్, 8వ తరగతి దేవవర్షిణి కూచిపూడి భరతనాట్య నత్యాలతో అలరించారు. 7వ తరగతి విద్యార్థులు నరకాసుర వధను నాటక రూపంలో ప్రదర్శించారు. 4వ తరగతి విద్యార్థులు హ్యాపీ దివాళి అంటూ గ్రూప్ డాన్స్‌తో అలరించారు. దీపావళి పండుగ సందర్భంగా పోటీలను నిత్వహించారు. గ్రీటింగ్ కార్డు తయారీ తోరణాల తయారీ, ఆకాశ దీపాలను వెలిగించడం వంటి కార్యక్రమంలు నిర్వహించారు. అకాడమిక్ కో ఆర్డినేటర్ వరలక్ష్మి నరకాసుర చరిత్ర గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ రాబిన్ కో ఆర్డినేటర్స్ ఉష, దేవకీ సుమన్ తదితరులు పాల్గొన్నారు.




## ఠాగూర్ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఠాగూర్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలసి ముందస్తు దీపావళి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగవల్లులు వేసి దీపాలను వెలిగించి వివిధ రకాల టపాకాయలను కాల్చి నరకాసురుని బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.దొరస్వామిరెడ్డి కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, చేజర్ల, మనుబోలు, కొడవలూరు, బుచ్చి, కోవూరులలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811, 9966 49 71 49

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**- కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** చీకట్లను తొలగించి వెలుగులు నింపే దీపావళి అంటే విజయానికి ప్రతీక అని, జిల్లా ప్రజలందరి జీవితాలలో దీపావళి సరికొత్త వెలుగులు నింపాలని కలెక్టర్ ఆనంద్ ఆకాంక్షించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ ఒక ప్రకటనలో ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు చేరవేస్తూ, అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్క దీపం వెలిగిస్తూ చీకట్లను పారదొలినట్లు, ఒక్కొక్క మార్పును సాధించుకుంటూ ప్రజలందరూ సుఖ సంతోషాలు వర్ధిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

### బాణాసంచా కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండండి

బాణాసంచా సామాగ్రి కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రధానంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటిల్లిపాది సంతోషంగా దీపావళి జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, కూడళ్ళలో బాణాసంచా కాల్చరాదని, అగ్నిమాపక సిబ్బంది వారి సూచనలు తప్పక పాటించాలన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ కార్తీక్ శుభాకాంక్షలు తెలిపారు.

## 2బి కెనాల్‌కి నీళ్ళు విడుదల చేసిన కురుగొండ్ల



**రాపూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు గంగ ప్రధాన కాలువ నుండి 2బి కెనాల్ ద్వారా రాపూరు, సైదాపురం మండలాల రైతులకు సాగు, త్రాగు నీటి అవసరాల నిమిత్తం యాభై క్యూసెక్కుల నీటిని, గంగమ్మ తల్లికి పూజలు చేసిన అనంతరం షట్టర్ ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్‌టీ రామారావు దూరదృష్టితో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకొనిందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల నెల్లూరు, చిత్తూరు జిల్లాల వ్యవసాయ త్రాగునీటి అవసరాలను తీర్చడానికే కాక చెన్నై, తిరుపతి వంటి నగరాల దాహార్తిని తీరుస్తుందన్నారు. ఆయన రుణం వెలకట్టలేనిదని ఈ సందర్భంగా ఆయన్ని స్మరించుకోవడం ఆవశ్యకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి సైదాపురం మండల తెదేపా అధ్యక్షుడు మోహన్ క్రిష్ణా రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.